# 14

# ధనముచేత నశించుట (5:1-6)

ఓహియాలో అంతర రాష్ట్రీయంగా ప్రయాణము చేయుచున్న మనుష్యుడు గుర్తున్నాడా? అతడు ప్రయాణము చేయుచుండగా ఎదురుగా రక్షణావలయము కలిగిన ఒక కారు దూసుకొని పోతుండగా దాని తలుపులు తెరుచుకొని అందులో ఉన్న డబ్బంతా చెల్లా చెదురై క్రిందపడి రోడ్డంతా నిండిపోయింది. ఆ డబ్బు దాదాపు 2 మిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఆ మనుష్యుడు ఆగి 150,000 డాలర్లు ఎత్తుకొనెను. ఈ మనుష్యుడు ఎంతో ఆశ్చర్యపడి ఆపుకోలేని తన ఆశలతో మనఃసాక్షితో పెనుగులాడుచూ ఆ డబ్బును ఆ విధంగా తనకు చేరవేసిన ఆ కారు కంపెనివారికి తిరిగి యిచ్చేసాడు – ఆ మనిషి చేసిన పనికి దేశమంతా దిగ్భ్రాంతి చెందింది; అతని చర్య మూర్ఖంగా, నమ్మలేనిదిగా అనిపించింది. అదొక అద్భుతమైన విషయంగా *నేషనల్ ఎన్క్వైరర్* పత్రిక మొదటి పేజీలో ప్రధాన వార్తగా ప్రచురించింది. జానీ కార్సన్ అనువాడు ఆ మనిషిని సభకు ఆహ్వానించి ఆయన యొక్క క్రియలను వివరించాడు.

నా వ్యక్తిగత అభిప్రాయమేమంటే మన సమాజం డబ్బు కొరకైన ఆశ మరియు డబ్బుతో చేయగల ప్రతిదానిలో హరించివేయబడింది. మనము ఎక్కువ డబ్బును యివ్వగల వ్యక్తులచే, త్వరలో మరియు సులువుగా వచ్చే డబ్బుచే మరలుకొల్పబడియున్నాము. ఇది వాస్తవము ఎందుకంటే, మనము ఏ సమాజంలో నివసిస్తున్నప్పటికి డబ్బు ఎలా సంపాదించాలి, లేదా ధనవంతులగుట ఎట్లు? అను పథకములు కలిగిన పుస్తకములతో నిండిన పుస్తకశాలలు గల సమాజంలో, మరియు ధనవంతులైన, మరియు ప్రఖ్యాతిగాంచిన జీవితశైలిని ప్రదర్శించి మనలను ఆకట్టుకొను టీ.విలు గల సమాజంలో మనము నివసించుచున్నాము. ఈ ఆలోచన మనందరిని ప్రభావితం చేసింది. ఎందుకంటే "ఇంటిలోనే అన్ని పందెములు గెలుచుకొనుడి" అను కార్యక్రమంలో మొదటి ప్రైజుగా 10 మిలియన్ డాలర్లు గెలువడంతో నా జీవితం ఎలా ఉంటుందని మనలో ఎవరు పగటి కలలు కనరు?

జాగ్రత్తగా లేఖనములు చదివినట్టయితే ధనము పాపము కాదని సూచిస్తుంది. ఉదాహరణకు అబ్రాహాము చాలా ఆస్తిపరుడు మరియు ఆయన దేవునితో నడిచాడు, సమస్త ప్రపంచాన్ని దీవించుటలో ఆయన దేవునికి ఉపయోగపడ్డాడు. భౌతికమైన ఆస్తులు ఈ లోకంలో మన జీవితంలో దేవుని సేవలో తెలివిగా మరియు సాటి మానవుని సేవలో ఉపయోగించుటకు అప్పగించబడినది. లేఖనములు బోధించుచున్నవి.

వాక్యభాగములో, యాకోబు 5:1-6, సంపద యొక్క భయంకరమైన విషయమును చూపుచున్నది – మనకేమి చేయగలదో చూపించబడింది. యాకోబు తన్నుతాను ధనవంతులకు సూచించుకుంటూ వారి ముఖ సూటిగా ధనము యొక్క ఉపయోగము మరియు దుర్వినియోగము గూర్చి చెప్పవలసిన విషయాలు కలవని చెప్పెను. అసలు ఈ విశ్వాసులు ధనవంతులా కాదా? అనే ఒకే ఒక ప్రశ్న తలెత్తుచున్నది. చాలా మంది రచయితలు, ఈ వాక్యభాగములను యాకోబు ప్రేక్షకులను ధనవంతులైన నాస్తికులుగా మార్చిన స్థలమని

చూస్తారు. కానీ యాకోబు ఇంకను విశ్వాసులకే వ్రాస్తున్నాడని నా నమ్మకము. ఈ విధంగా నేనెందుకు నమ్ముచున్నాననడానికి అనేకమైన కారణాలు కలవు. మొదటిగా, ధనికులు మరియు పేదలను గూర్చిన సమస్య యాకోబు యొక్క ఆలోచనలలో చాలా పెద్దదిగా సాగింది (1:9-11; 2:1-13; 14:3-17). తరువాత, ఆయన పత్రిక వ్రాస్తున్న విధానమును బట్టి స్పష్టమైనదేమనగా, పత్రిక చదువబడుచున్నప్పుడు ప్రతి ధనవంతుడు అక్కడుండాలని కోరుకున్నాడు. చివరిగా, ఈ ధనవంతులైన వ్యక్తులు క్రైస్తవులని మనము నమ్మకుంటే, ఈ ఆక్షేపణలు మనకు ఏదో చెప్పుచున్నవని ఎట్లు మనము స్వీకరించగలము? అనగా వీటిని మనకెట్లు అన్వయించకొనగలము?

యాకోబు ధనమును కలిగిన వారిని చాలా సూటిగా నిందిస్తూ దానితో మనలను ఎదుర్కొంటూ, దేవుడు మనకప్పగించిన నిధులను గూర్చి మనందరికి బోధించుచున్నాడు. కళ్ళు చెదురు ఈ దుర్వినియోగములను బయలు పరచుచూ, దేవుతో విధేయతగా నడచుటలో భౌతికమైన ఆస్తులను ఎలా ఉపయోగించాలో బోధించుచున్నాడు.

### ధనవంతులు మారుమనస్సు నొందుటకు పిలుపునిచ్చుట (5:1)

"ఇదిగో ధనవంతులారా, మీమీదికి వచ్చెడి ఉపద్రవములను గూర్చి ప్రలాపించి యేడువుడి" అని 5:1లో చెప్పుచున్నప్పుడు, ఆయన మారుమనస్సునొందుటకు వారికి పిలుపునందించుచున్నాడు. ఆర్థిక శక్తి, మరియు భౌతిక సంపద గల క్రైస్తవుల హృదయములను, బుద్ధిని త్రిప్పుటకు యాకోబు గద్దించెను.

మారుమనస్సు కొరకైన ఈ పిలుపులో యాకోబు, వారికి రానున్న విపత్తు తెలిస్తే వారు "ఏడ్చి మరియు ప్రలాపింతురు" అని చెప్పెను. ఈయన ఉపయోగించిన రెండు పదాలను చాలా ఆసక్తికరమైన పూర్వచరిత్రను కలిగియున్నాయి. "ఏడ్చుట" అను గ్రీకు పదము పేతురు క్రీస్తును ఒప్పుకొనకున్నందుకు సంతాపపడుతూ "యేడ్చెను" అనుదానిని వివరించుటకు ఉపయోగించిన గ్రీకు పదమైయుంది (లూకా 22:62). "రోదించుటకు" అసలైన పదము ధ్వన్యనుకరణయుత పదము (అనగా ఈ పదము దాని ధ్వనిలోనే ఆ పదము యొక్క అర్థమును కొనిపోవును). బహుశ ఈ వాక్యభాగము ఉపయోగించిన పదము "రోదించుటకు" బదులు "బొబ్బలుపెట్టు" అయి ఉండవచ్చు. యిది పాత నిబంధనలోని ప్రవక్తలు దేవుని తీర్పుయైనదన్న వారి వెర్రి భయమును సంజ్ఞలచే చెప్పిన విధమును పోలియున్నది (యెషయా 13:6; 14:31; 15:2, 3). "రానున్న విపత్తు" అనగా రానున్న తీర్పు దినమును సూచిస్తున్నట్టుగా నాకు స్పష్టముగా కనిపించుచున్నది.

ఈ పిలుపులో, యాకోబు ప్రతి ధనవంతుడికి లేదా ప్రతి క్రైస్తవ ధనవంతునికి బుద్ధిచెప్పుట లేదు. ఒక ప్రత్యేక తరగతికి చెందిన ప్రజలతో ఆయన మాట్లాడుచున్నాడు. ఈ కోవకు చెందిన ప్రజలకు ఆరోపించిన పాపములు ప్రతి ధనవంతుడు చేయలేదు. ఈ తరగతికి చెందిన ప్రజలందరి గుణలక్షణాలు ధనికులను చెడ్డవారితోను, పేదలను మంచివారితో వర్గీకరించుటకు బైబిలు రచయితలను నడిపించాయి, "ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుటకంటె ఒంటె సూదిబెజ్జములో దూరుట సులభము" (మార్కు 10:25) అని యేసు దాని గూర్చి చెప్పినట్టు కనపడుచున్నది.

### ధనికుల నేరాలను ఖండించుట (5:2-6)

చరిత్రకారుల ప్రకారం బైబిలు కాలములో ధనము మూడు విధాలుగా ప్రదర్శించబడినట్టు కనపడుచున్నది. అది తినుట, దుస్తులు ధరించుట, ఖర్చుచేయుట. 2, 3 వచనాలలో యాకోబు ప్రతి దానిపై దృష్టిసారించుచున్నట్టు కనపడుతుంది. 2వ వచనములో ఆయన "మీ ధనము చెడిపోయెను" అని వ్రాసెను. "చెడిపోయెను" అను మాట శబ్దార్థ ప్రకారము "కుళ్ళిన" అని అర్థమిచ్చును. బహుశ ఇది ఆహార పదార్థాలకు వర్తించునది. దీని అర్థము "మీరు ఉపయోగించు దానికంటె ఎక్కువ కలిగియుండిరి" అని అయివుండవచ్చు. శబ్దార్థ ప్రకారం: "అది వారు ఉపయోగించుటకు ముందే కుళ్ళిపోయెను."

"మీ వస్త్రములు చిమ్మటలు కొట్టినవాయెను ..." (5:2) అని యాకోబు చెప్పెను. వారు చాలా వస్త్రములు కలిగియుండిరి వాటిని నిల్వ చేయడము వలన అవి చెదులచే తినివేయబడినవి. ఇది "చెదులను మేపటం వలన వచ్చు లాభమేమిటి?" అని యాకోబు అడుగుతున్నట్టు కనిపించుచున్నది.

"మీ బంగారమును మీ వెండియు తుప్పుపట్టినవి; ..." (5:3) అని ఆయన ఆరోపించెను. అవును, బంగారము, వెండి తుప్పుపట్టనవి, లేదా తినివేయబడనివని మనకు తెలుసు; కాబట్టి దీని అర్థమును మనము అలంకారప్రాయంగా చూడవలెను. వారు బంగారము మరియు వెండి యెడల వ్యవహరిస్తున్న విధానము ఉపయోగములేనిదిగా తుప్పుపట్టినట్టుగా ఉండునని వారిని గద్దించినట్టు కనిపించుచున్నది.

వారు కూడబెట్టుచున్న మరియు వారి ధనము పట్ల యాకోబు అసంతృప్తిగా ఉన్నాడని మీకు ఒక ప్రత్యేకమైన మనోభావమును కలిగించును. ఈ "అంత్య దినములయందు ధనము కూర్చుకొంటిరి" (5:3) అని చెప్పుట ద్వారా ఈ విషయమును యాకోబు బలపరచెను. యాకోబు వారు కుళ్ళు, ముఱుగు మరియు తుప్పును తప్ప మరి దేనిని ఫలించని ఆస్తులను "కూడబెట్టు" కుంటున్నారని మనస్తాపము చెందెను. వారి ఆస్తితో వారు చేయగల మంచినంతటిని ఆలోచించిన యెడల; వారు చేయునది అర్థరహితము మాత్రమే కాదు, పాపము కూడ!

యాకోబు మరి ప్రత్యేకముగా చెప్పుచున్నాడు. 4వ వచనములో ఆయన వారు, ధనమును కూడబెట్టుకోవడమే కాకుండా, తమ పనివారియొక్క కూలి యివ్వకుండా బిగపట్టుట ద్వారా వచ్చు ఆ స్వల్ప ధనమును కూడ వారు కూడబెట్టిరని చెప్పెను. యాకోబు వెంటనే భూసంబంధమైన వాస్తవాలనుండి ఆత్మీయ అర్థములలోనికి వెళ్లెను. యాకోబు కోతవారి కూలిని బిగబట్టుట పోషించబడకుండ వదలివేయబడ్డ కుటుంబాలు మొదలగు వాటిపై కొంత సమయాన్ని గడిపియుండవచ్చు. కానీ ఒక విషయం మనకు తెలియజేయుట యాకోబుకు చాలా ముఖ్యమాయెను. ఏమి జరిగిందో ప్రభువుకు తెలుసు, మరియు ఆయన దృష్టినుండి మోసము తప్పించుకొనినది కాదు. చాలా స్పష్టంగా చూసినట్టయితే కోతవారియొక్క కేకలు సైన్యములకధిపతియగు ప్రభువు యొక్క చెవులలో చొచ్చి యున్నది.

5వ వచనములో యాకోబు తన 3వ ఆరోపణను మోపెను: "మీరు భూమిమీద సుఖముగా జీవించి భోగాసక్తులై వధ దినమునందు మీ హృదయములను పోషించుకొంటిరి." ఈ ధనవంతులైన క్రైస్తవులు తమనుతాము భోగేచ్ఛలకు యిచ్చుకొనుట మరియు స్వనీతిని బట్టి దోషులైరి. "జీవించిరి" గా తర్జుమా చేయబడిన క్రియా పదము యొక్క అర్థము, "సుఖ

జీవితము జీవించిరి" "అమితముగా," లేదా "తిని త్రాగితుళ్ళుట" అని అర్థమిచ్చుచున్నది. ఈ పదములో దుష్టత్వము యొక్క సహజార్థం యిమిడియుంది. ఈ వచనములో "భోగేచ్ఛలు" మరియు "స్వంత కోరికలను తీర్చుకోవటం" రెండు పర్యాయ పదాలుగా కనిపించుచున్నప్పటికి ఈ పదాలయొక్క వ్యత్యాసపు నీడ వాటి అర్థములో సాక్ష్యమిచ్చుచున్నది, "భోగేచ్ఛ" అనునది దుర్నీతి వైపుకు నడిపించు మృదువైన మరియు దుర్బలమైన జీవన విధానాన్ని సూచించుచున్నది. మరొకవైపు, రెండవ పదము "దుబారా" మరియు "వ్యర్థమైన స్వనీతి" అని నిర్వచించుచున్నది. ఈ రకమైన జీవన విధానము ఒకరిని వధదినమునకు పోషించుచున్నదని మనము తెలుసుకోవాలని యాకోబు కోరుకొనెను. ఈ ఆలోచన యిర్మీయా 12:3 యొక్క జ్ఞాపకం, యిక్కడ దుష్టులు గొఱ్ఱెవలె హతము చేయబడుటకును, మరియు ప్రభువు వారిని వధదినమునకు సిద్ధపరచుటకు బయటికి తేబడినట్టు చెప్పబడ్డారు. యిక్కడున్న వ్యత్యాసమేమనగా జంతువులు వాటి స్వీయ ఆహారమును అది ఏర్పాటు చేసుకొన్నప్పటికి అది చివరికి వధకు సిద్ధపరచబడినట్టు ధనికులు వారిని వారు వధకు సిద్ధపరచుకొనిరి.

6వ వచనములో యాకోబు తీవ్రమైన ఆరోపణను మోపుతున్నాడు: "మీరు నీతిమంతుడైన వానికి శిక్షవిధించి చంపుదురు; అతడు మిమ్మును ఎదిరింపడు." నా అభిప్రాయములో, NIV తర్జుమా యాకోబు వారిని తప్పుపట్టుటకు సంబంధించిన పదమును కోల్పోయింది. వారు నీతిమంతులైన మరియు నిర్ధోషులను చంపుటయే కాదుకానీ, ఎవరైతే ఎదురించుటకు లేదా ప్రతిఘటించుతారో వారి పై కూడ దాడిచేసి దోషులైరి. డబ్బు కొరకైన వారి ఆశ వారిలోని దయను, ప్రేమ, దైవభక్తిని అధిగమిస్తూ వారి ప్రవర్తనలో కానరాకుండా పోయినవి. వారి లోభత్వము ద్రాక్షతోటను స్వాధీనపరచుకొనుటకు యెజ్రెయేలువాడైన నాబోతును చంపిన అహాబు మరియు యెజెబెలు చేసిన అతిక్రమము యొక్క అంచునకు చేరింది (1 రాజులు 21).

## దేవుని ఆందోళనను పట్టుకొనుట

దేవుని యొక్క చింత నిజమైన, ధనమును గూర్చి కాదు. కానీ, ఆ ధనము యెడల తన ప్రజల యొక్క వైఖరిని గూర్చి చింత కలిగియున్నాడు. యితరుల జీవితాలను దీవించాలనే ఆశ లేకుండా మనము ధనమును ఆస్తులను కూర్చుకొనుటలో చింతగలవారమైతే మనము పడవను కోల్పోయిన వారిని పోలియుంటాము. ఇదే 2 మరియు 3 వచనాలలో "కూడబెట్టును" గూర్చిన గద్దింపు వెనుకనున్న చింత. క్రైస్తవుడనే వాడు తనకు దేవుడిచ్చిన వాటిని యితరుల జీవితాలను దీవించుటకు ఉపయోగించవలెను. అందుకే రోమీయులకు 12లోని "పరిచర్య వరములను" గూర్చి మనకు ఈ విధంగా చెప్పబడింది, "... యితరుల అవసరతలను తీర్చువాడైతే, ధారాళముగాను; ... ."

ధనవంతులైన వారికి విరుద్ధంగా దేవుడు బోధించలేదు కానీ ధనముతో కూడ వచ్చు తప్పుడు ప్రాధాన్యతలకు విరుద్ధంగా బోధించెను. ఈ ప్రాధాన్యతలు మరియు అవి ఏ విధంగా కలిపివేయబడ్డాయో, ఈ వాక్య భాగములో ఎత్తి చూపబడింది. ఈ క్రైస్తవులు ధనమును కూడ బెట్టుకొనుటకు మోసము చేయుదురు మరియు హత్య చేయుదురు. వారు కూడబెట్టుకొనిన ధనమును వినియోగించుటకు అవినీతి పనులకు తమ్మునుతాము అప్పగించుకొందురు.

## ముగింపు

ధనవంతులైనను పేదవారైనను, సమస్తమును అనుగ్రహించు దేవునియందు నిరీక్షణ ఉంచుకొనవలెను. ధనము మరియు అది తెచ్చు సుఖములన్నియు దేవుడు మన జీవితంలో చేయు వాటికి బదులుకానేరవు. యేసు మాటలు నేటికి వాస్తవాలుగా మ్రోగుచున్నాయి, "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు?" (మత్తయి 16:26).